క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లతో విద్యార్థులు

జి.సిగడాం: మండలంలోని కొత్తపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ మక్క శ్రీలత, వైఎస్సార్ సీపీ నాయకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ముగిసిన చండీయాగం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

గార: శ్రీకూర్మంలోని కోరాడ వీధిలో లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న మహా మృత్యుంజయ సహిత నవ చండీయాగం మంగళవారం పూర్ణాహుతితో ముగిసింది. ఇప్పిలి శ్రీనుబాబు శర్మ, చినబాబు శర్మ, బాలకృష్ణశర్మలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగంలో ఆరవెల్లి భాస్కరశర్మ శిష్య బృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మజ్జి మదన్ మోహన్, ఉపాధ్యాయులు మక్క శ్రీరాములు, ధర్మారావు, నారాయణప్పడు, చంద్రరావు, కొండలరావు, శేఖర్, కేశవరావు పాల్గొన్నారు.

వార్షిక నిధులపై గ్రామసభ



సమావేశంలో చర్చిస్తున్న సర్పంచ్ రామ్‌ప్రతాప్

శ్రీకాకుళం రూరల్: మండలంలోని నైరా పంచాయతీలో వార్షిక నిధులకు సంబంధించి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో 2022–23లో జరిగిన వార్షిక జమ ఖర్చులు, సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులపై చర్చించారు. పింఛన్ల పంపిణీ, పౌర సరఫరాలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. వీధిలైట్లు, జల జీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు సరఫరాపై గ్రామస్తులతో చర్చించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, అధికారులు

శ్రీకాకుళం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసులు– 2023 డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారి బి.శాంతి, జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరాములు, కార్యదర్శి బి.వి.వి.ఎస్.రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ఎల్.శ్రీనివాసరావు, గార తహశీల్దార్ ఎస్.సుధాసాగర్ పాల్గొన్నారు.

సంతృప్తికరంగా వైద్యసేవలు



అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

గార: రోగులు సంతృప్తి కలిగేలా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించాలని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. మంగళవారం కళింగపట్నం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో వైద్య సేవలు చాలా అవసరమన్నారు. కొన్ని సందర్భాల్లో ఓపికగా ఉంటూనే వైద్యం చేయాలన్నారు. రోగి మరలా వచ్చే సమయంలో కుటుంబ సభ్యుడు అన్న అనుభూతి కలిగేలా ప్రవర్తించాలన్నారు. ఇప్పటికే పీహెచ్‌సీలో నాడు–నేడు పథకం ద్వారా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సనపల సుధాసాగర్, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహనరావు, వైద్యాధికారి బి.తిరుమలరావు, సర్పంచ్‌లు తమ్మిన మౌనికారాణి, బి.లలిత, తమ్మిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



జ్యోతిరావు పూలే కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- వైఎస్‌ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మాన
- ఆస్పత్రిలో 65 టెస్టులు అందుబాటులోకి..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ) : పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీలో రూ.1.09 కోట్లతో నిర్మించిన వైఎస్‌ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి వెళ్తే సరైన వైద్యం అందదనే భావన దేశం మొత్తమ్మీద ఉందని, అలాంటి ఆలోచనలు తిప్పికొట్టాలనే ఉద్దేశంతోనే ఆసుపత్రులను అభివృద్ధిపర్చడం ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తనకు కోవిడ్ వచ్చినప్పుడు రిమ్స్‌లోనే చేరానని, అభివృద్ధి పరంగా ఎన్నో కనిపించాయని మంత్రి తెలిపారు. కొద్దిరోజుల కిందటే శంకుస్థాపన చేసిన ఈ హెల్త్‌సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అర్బన్ సెంటర్లలో 65 టెస్టులు అందుబాటులో తెస్తున్నామని, క్షేత్రస్థాయిలో వలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు మున్సిపల్ పరిధిలో పెడుతున్నామని చెప్పారు. ఇవన్నీ తెలుగుదేశం వాళ్లు బాదుడే బాదుడులో భాగంగా ఏమైనా చేస్తున్నారా.. జన్మభూమి కమిటీలు ఏమైనా చేస్తున్నాయా.. అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట నిలబెట్టుకుని ఈ నెల నుంచే ఫించను రూ. 2750కు పెంచారని వెల్లడించారు. 12 వేల మందికి మున్సిపల్ పరిధిలో ఇళ్ల పట్టాలిప్పించామని, పరిపాలనా వికేంద్రీకరణ చేశామని, అప్పటి రోజుల్లా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచివాలయాల్లోనే అన్ని పనులు అవుతున్నాయని .. దీనిని ఓర్వలేని విపక్షాలు ఆరోపణలు చేయడం అర్థరహితమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేషు, ఎంఈ గంగాధర్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం.వి.పద్మావతి, డివిజన్ ఇన్‌చార్జి నక్క రామరాజు, కోణార్క్ శ్రీను, సాధు వైకుంఠరావు, చల్లా శ్రీను, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, సుంకర కృష్ణ, బేగ్, ఊన నాగరాజు తదితరులున్నారు.

పింఛన్ల పెంపు.. ఆనందం రెట్టింపు



గూనపాలెం సచివాలయం వద్ద పింఛన్లు అందజేస్తున్న దృశ్యం



అదపాకలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



జీజీ వలస గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ సతీష్ తదితరులు



జె.ఆర్.పురం సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు



వల్లభరావుపేటలో పింఛన్ లబ్ధిదారులతో నాయకులు

లావేరు: పింఛన్ మొత్తం పెంపుతో లబ్దిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, లావేరు–2 ఎంపీటీసీ ఇనపకుర్తి సతీష్ అన్నారు. అదపాక, జీజీవలసలో మంగళవారం రూ.2750 చొప్పున పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో అదపాక సర్పంచ్ గొర్లె శశికళ, మాజీ సర్పంచ్ నడిమింటి కుమారి, లావేరు–2 సచివాలయం కన్వీనర్ తార అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, నాయకులు సాదే దుర్గారావు, గొర్లె ప్రభాకర్‌నాయుడు, తార ఉత్తరరాజు, వలంటీర్లు పాల్గొన్నారు.

- రణస్థలం: మండలంలోని వల్లభరావుపేట, జే.ఆర్.పురం పంచాయతీల్లో పెంచిన రూ. 2750 పింఛన్లను వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు, గ్రామ కన్వీనర్లు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, టేకి బ్రహ్మజీ, పిన్నింటి సత్యంనాయుడు, మహంతి సత్యనారాయణ గురాన చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి ఆదినారయణ తదితరులు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని 12వ డివిజన్ కన్వీనర్ ఇ.శోభన్ అన్నారు. మంగళవారం పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ప్రతినిధులు ఎస్.త్రినాథ్, ఆర్.యుగంధర్, డి.అప్పారావు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు డీసీసీబీ రుణాలు



మాట్లాడుతున్న డీసీసీబీ మేనేజర్ రఘుమణి

లావేరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు డీసీసీబీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయనున్నట్లు రణస్థలం బ్రాంచి మేనేజర్ వి.వి.ఎస్.రఘుమణి తెలిపారు. లావేరు పీఎసీఎస్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మహిళా సంఘాల రుణాల మంజూరుకు ఎటువంటి ప్రాసెసింగ్, డాక్యుమెంటేషన్ చార్జీలు ఉండవని స్పష్టం చేశారు. రైతులకు 3 ఎకరాలు భూమి ఉంటే రూ.10 లక్షలు, నాలుగు ఎకరాల పల్లం భూమి, లైదు ఎకరాల మెట్టు భూమి ఉంటే రూ.15 లక్షల వరకూ రుణాలు అందిస్తామని వివరించారు. సీజన్ వారీగా పంటలను బట్టి రుణ పరిమితికి లోబడి లక్ష రూపాయలు వరకూ వడ్డిలేని రుణాలను మంజూరు చేస్తామన్నారు. నాబార్డు యూనిట్ కాస్ట్ ఆధారంగా ట్రాక్టర్ల కొనుగోలుకు, మైనర్ ఇరిగేషన్‌కు, డెయిరీ ఫారమ్, పౌల్ట్రీ ఫారమ్ ఏర్పాటుకు, మేకలు, గొర్రెలు కొనుగోలుకు, రైసు మిల్లుల ఏర్పాటుకు, గృహ నిర్మాణాలకు, చిరు వ్యాపారాలకు, గృహ తనఖాలతో పాటు విద్యారుణాలు, వ్యవసాయేతర రుణాలు అందిస్తామని వివరించారు. బ్యాంకులో ఏడాదికి రూ.1500 అద్దె చెల్లిస్తే లాకర్ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. 58 పైసల వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. లావేరు, రణస్థలం మండలాల మహిళా సంఘాలు సభ్యులు, రైతులు పూర్తి వివరాలకు రణస్థలం డీసీసీబీ బ్యాంకును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ సూపర్‌వైజర్ జి.పోలినాయుడు పాల్గొన్నారు.

క్రీడల్లో టీపీఎం స్కూల్ అదుర్స్



గ్రిగ్స్ పోటీల్లో రాణించిన క్రీడాకారులతో హెచ్‌ఎం, పీడీ

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని టంగుటూరి ప్రకాశంపంతులు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ క్రీడల్లో అదుర్స్ అనిపిస్తుంది. పాఠశాల విద్యార్థులు అటు చదువుతోపాటు ఇటు ఆటల్లోనూ రాణిస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్కూల్‌గేమ్స్ పోటీలతోపాటు అంతర్ పాఠశాలల గ్రిగ్స్ పోటీల్లోనూ సత్తాచాటారు. హెచ్‌ఎం మెండ చంద్రశేఖర్ ప్రోత్సాహం, వ్యాయామ ఉపాధ్యాయుడు మెంటాడ సాంబమూర్తి శిక్షణలో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, స్విమ్మింగ్ తదితర క్రీడాంశాల్లో రాణించి పతకాల పంట పండించారు. వివిధ జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలకు రికార్డుస్థాయిలో 13 మంది క్రీడాకారులు ఎంపికకావడం విశేషం. అంతర్ పాఠశాలల గ్రిగ్స్ పోటీల్లో మండల స్థాయిలో జూనియర్స్, సీనియర్స్ కబడ్డీ, వాలీబాల్‌లో విజేతలుగా నిలిచారు. మబుగాంలో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో అథ్లెటిక్స్, కబడ్డీ తదితర క్రీడాంశాల్లో రాణించి జిల్లాస్థాయి ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీల ఫైనల్స్ మీట్‌లో బాలుర విభాగం బాస్కెట్‌బాల్‌లో రన్నరప్‌గా నిలిచారు.

కత్తెర పురుగు నివారణకు 'అగ్ని అస్త్రం'



తయారీపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

గార : మొక్కజొన్నలో సాధారణంగా వచ్చే కత్తెర పురుగు నివారణకు అగ్ని అస్త్రం బాగా ఉపకరిస్తుందని ఏపీసీఎన్‌ఎఫ్ పీఆర్‌పీ బొడ్డేపల్లి సీతారామయ్య అన్నారు. అంపోలు పంచాయతీ లింగాలవలస సచివాలయం సమీపంలో చల్లగోవిందరావు ప్రదర్శన క్షేత్రం వద్ద రైతు గొండు శిమ్మయ్య తయారు చేసిన అగ్నిఅస్త్రం కషాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంసీఆర్ జె.గున్నమ్మ, లావేటి ప్రమీల, ఐసీఆర్‌పీ జె.కల్యాణి, లీడ్ రైతు దుమ్ము లక్ష్మీ పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా పాలన

- చంద్రబాబు హయాంలో మోసం..
- సీఎం జగన్ పాలనలో సాయం
- గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



కరపత్రం అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్:

రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల, సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం వప్పంగిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఓడిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఏ ప్రభుత్వంలోనైనా చేశారా అని ప్రశ్నించారు. నాడు–నేడుతో పాఠశాలల అభివృద్ధి, అమ్మఒడి వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులు బాదుడే బాదుడు కార్యక్రమం చేస్తున్నారని, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తాయని గుర్తించాలన్నారు. డ్వాక్రా రుణాలని చంద్రబాబు మోసం చేస్తే జగన్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే మూడు విడతలు చెల్లించారని చెప్పారు. సచివాలయాలు, ఆర్బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం అభివృద్ధి పరిధిలోకి రావా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా పేదలకు ఇంటి స్థలాలు అందించామని, చంద్రబాబు హయాంలో ఒక్కరికైనా సెంటు స్థలం ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షలు అందిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారో వారికే భవిష్యత్‌లో పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

- వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, సర్పంచ్ చల్లా వాణి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా రవికుమార్, చిట్టి జనార్దన్‌రావు, అల్లు లక్ష్మీనారాయణ, గుండ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'తో అభివృద్ధి పనులు సాకారం



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మహంతిపాలెం గ్రామ నాయకులు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు– మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సాకారమవుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మహంతిపాలెంలో మంగళవారం గడపగడపకు – మన ప్రభుత్వం నిర్వహించారు. మూడున్నరేళ్లలో ప్రతి కుటుంబానికి కలిగిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో ఓల్టేజీ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి ఇంటింటా సంక్షేమ కాంతులు పూయిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయిపురెడ్డి భుజంగరావు, మండల బూత్ కన్వీనర్ చిల్లా వెంకటరెడ్డి, నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, రెడ్డి విశ్వేశ్వరరావు, సర్పంచ్ గొర్లె అప్పలనర్సునాయుడు, ఎంపీటీసీ మహంతి చినరామినాయుడు, పిల్లా ఆనందరావుపాత్రుడు, గ్రామ నాయకులు కెల్ల రమణ, గొర్లె శ్రీను, రామినాయుడు, అసిరినాయుడు, రామసత్యం, గంట్యాడ అప్పలనాయుడు, కోరాడ రామకృష్ణ, గుంప రామకృష్ణ, పాడుగు మల్లేశ్వరరావు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

భద్రమహంకాళీ జాతర ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: రానున్న సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండగల నాడు కోటపాలెంలో జరగనున్న భద్రమహంకాళీ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. కోటపాలెం భద్రమహంకాళీ అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రతాపరమైన అంశాలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎచ్చెర్ల ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బస్వ దురుగుబాబు, జె.ఆర్.పురం ఎస్సై జి.రాజేష్, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, కోటపాలెం సర్పంచ్ గొర్లె జగదీష్, ఎంపీటీసీ సుంకరి కిషోర్‌కుమార్, నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, గొర్లె తిరుపతినాయుడు, కురిటి రామకోటి, రాముడు, వెలిచేటి ఫల్గుణరావు, గొర్లె సీతారాం పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం



లావేరు గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరావు



అదపాక హైస్కూలులో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు



ధర్మవరం లైబ్రరీలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జి.సిగడాం కేజీబీవీలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం కల్చరల్: న్యూకాలనీలోని జీవన్‌విజన్ లైబ్రరీలో పూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లావేరు : సమాజాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతగానో పాటుపడ్డారని లావేరు శాఖా గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, అదపాక హైస్కూల్ హెచ్‌ఎం వి.సత్యనారాయణ అన్నారు. లావేరు శాఖా గ్రంథాలయం, అదపాక హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికా విద్యకు మద్దతుగా, బాల్య వివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.గిరిధర్, నాయకులు బి.జగన్నాధరావు, జి.మురళీ, స్టాఫ్ సెక్రటరీ కె.ముకుందరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఎచ్చెర్ల: ధర్మవరం శాఖా గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.నివీన, బి.లక్ష్మీ, గ్రంధాలయ అధికారి ఎం చంద్రశేఖరరావు, సహాయకులు బి.సూర్యనారాయణ, కుప్పిలి సూర్యనారాయణ, ప్రకాష్, మధు, జగదీష్ పాల్గొన్నారు.
- జి.సిగడాం: మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం, గ్రామం అభివృద్ధి చెందుతుందని జి.సిగడాం కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషారత్నకుమారి అన్నారు. మంగళవారం పాఠశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పలువురు మహిళలకు సన్మానం చేశారు. బాతువ, జి.సిగడాం జెడ్పీ పాఠశాలల్లోనూ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.



శ్రీకాకుళం అర్బన్: ఎన్‌జీవో కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సీతారాం



శ్రీకాకుళం అర్బన్: గాంధీ స్మారక మందిరంలో పూలేకు నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు